ప్రతి కుటుంబానికి అండగా ఉంటా



నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన మెట్టు వెంకటమ్మ శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ తాను అందుబాటులో లేకపోవడంతో తన అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబనికి రూ. 5 వేల తక్షణ ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెట్టి నర్సింలు, మండల ఉపాధ్యక్షులు కొత్త గోపాల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని బూడిదపాడు గ్రామానికి చెందిన ఎం పవన్ కుమార్ 23 రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పవన్ కుమార్ హైదరాబాదులో డ్రైవర్గా పనిచేసేవాడని వినాయకుడి ఉత్సవాల సందర్భంగా నాలుగు రోజుల క్రితం వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు గురువారం రాత్రి పెబ్బేరు లోని బీసీ కాలనీ సమీపంలో వినాయకుని నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొని భోజనం చేసేందుకు అంజి కుమార్ తో కలిసి బైక్ పై వెళ్లినట్లు ఎస్సై తెలిపారు. శ్రీకృష్ణ డెలికేస్ హెూటల్ సమీపంలో బైపాస్ దగ్గర కిందపడి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పవన్ కుమార్ తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు అంజి కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేటి పాలమూరు ...
పచ్చదనానికి పర్యాయపదం

- రైతులకు ఆదర్శంగా మంత్రి నిరంజన్ రెడ్డి
- రాష్ట్ర ఐటీ పురపాలక పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- సుంకిరెడ్డిపల్లిలో ప్రియునిక్ ఆయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన







నవతెలంగాణ- వనపర్తి

ఒకప్పుడు పాలమూరు జిల్లా అంటే లేబర్ జిల్లాగా పేరుబడిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇరిగేషన్ కు పర్యాయపదం గా మారిపోయిందని రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రియునిక్ ఆయిల్ ఫ్యాక్టరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్, దేవరకద్ర శాసన సభ్యులు ఆల వేంకటేశ్వర రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐ.టి. శాఖ మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు కృష్ణానది పాలమూరు గుండా ప్రవహిస్తూ పాలమూరుకు మాత్రము తాగడానికి నీరు ఉండేది కాదని అలాంటిది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కృష్ణమనీలను ఒడిసి పట్టుకొని మహబూబ్నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసుకోవడం జరిగిందన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని దాదాపు మూడున్నర కోట్ల ధాన్యాన్ని ఎఫ్సికి ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు పంట పెట్టుబడిగా సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏమైనా జరిగితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడానికి రైతు బీమా ఇవ్వడం జరుగుతుంది. 24 గంటల విద్యుత్తు, మద్దతు ధర పై పంట కొనుగోలు చేయడం వల్ల మాత్రమే ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. వేసవి కాలం సాగులో కొంత నూకలు అయితది అని పారాబాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వానికి అందిస్తే పారాబాయిల్డ్ రైస్ కొనము అని ఇబ్బందులు పెట్టింది. దేశంలో పప్పు ధాన్యాలు వంటనూనె కొరత ఎంతో ఉందన్నారు. దేశానికి 75శాతం పప్పు ధాన్యాలు, వంట నూనెలు బయటి దేశాల నుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో రాష్ట్రం లో పామాయిల్ సాగుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని గుర్తించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా తాను పామాయిల్ సాగు చేసి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఒకప్పుడు 30వేల ఎకరాల్లో ఉన్న పామాయిల్ సాగును రాష్ట్రంలో 20లక్షలకు పై చిలుకు సాగు దిశగా దూసుకుపోతోంది అన్నారు. ఎంతో ముందుచూపు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి పామాయిల్ పంటను ఎవరు కొంటారు అనే సంశయం లేకుండా ముందుగానే ఆయిల్ కంపెనీలతో మాట్లాడి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో 34 పామాయిల్ ఫ్యాక్టరీలు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పామాయిల్ సాగు 4 సంవత్సరాల్లో పంట చేతికి వస్తుందని, ఆ లోపు రైతు నష్టపోకుండా ఎకరానికి 50918 రూపాయలు సంవత్సరానికి రైతుకు రాయితిగా అందించడం జరుగు తుంది. దీనికొరకు రూ. 2500 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఈ నాలుగు సంవత్సరాలు పంట చేతికి వచ్చే వరకు ఎదైన అంతర పంట వేసుకోవచ్చని అన్నారు. 4 సంవత్సరాల తర్వాత సంవత్సరానికి 12000 రూపాయల ఆదాయం 35 సంవత్సరాల పాటు పెన్షన్ వచ్చినట్లు వస్తుందని తెలియజేశారు. వ్యవసాయ శాఖ మంత్రి మీ జిల్లా వాసి అయినందున వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని రకాల సహకారం అందుతుందని అన్నారు. దాదాపు 500కోట్ల తో ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పెట్టడం వల్ల ఇక్కడి 300 మంది యువతకు ఉపాధి అవకాశాలు దొరుకు తుందని అన్నారు. నైపుణ్య శిక్షణ అవసరం అయితే ప్రభుత్వం ద్వారానే అవసరమైన శిక్షణ అందించడం జరుగు తుందన్నారు. ఫ్యాక్టరీలో నెల కొల్పడంలో స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు పప్పుధాన్యాలు వెంటనే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశానికి 22 మిలియన్ టన్నుల వంటనూనె అవసరం కాగా కేవలం 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే దేశంలో జరుగుతుందన్నారు . మటన్ ఉందని లక్షలాది రూపాయలు ఇతర దేశాలకు విచ్చేస్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం పామాయిల్ సాగుకు అనుకూలమని గుర్తించి రైతులకు పామాయిల్ సాగు దిశగా ప్రోత్సహిస్తుందన్నారు. రైతులకు కేవలం పంట వేసుకో అని చెప్పడమే కాకుండా పంటను కొనే విధంగా ముందుగానే ఫ్యాక్టరీల తో మాట్లాడుకుని ఫ్యాక్టరీలు సైతం నెలకొల్పడం జరుగుతుందన్నారు. పంట పండించడం కాకుండా కొనుగోలు చేస్తామని బై బ్యాక్ గ్యారంటీ ఇస్తున్న ఏకైక పంట పామాయిల్ పంట అని నొక్కి చెప్పారు. పామాయిల్ పెంటకు కోతుల బెడద, పందుల బెడద, చీడ పురుగుల బెడద, దొంగల బెడద సైతం ఉండదని తెలియజేశారు. రాష్ట్రంలో ఒకప్పుడు 39వేల ఎకరాల సాగు ఉంటే ఇప్పుడు లక్ష ఇరవై మూడు వేల ఎకరాలు సాగు చేస్తున్నామని తెలిపారు. ఒక ఆయిల్ పాం ఫ్యాక్టరీ ఎర్రవల్లి దగ్గర మరొకటి వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పంట దిగుబడి వచ్చేలోపు ఫ్యాక్టరీ త్వరగా పూర్తి చేసేందుకు ముందుగానే మాట్లాడి ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీకి సరిపడేంత ముడిసరుకు పంటను అందిస్తామని తెలియజేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఇటీవలే 35వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని దీనితో రాబోయే కాలంలో పాలమూరు జిల్లా మరింత సస్యశ్యామలం అయి అభివృద్ధిలో దేశంలోనే అన్ని రంగాల్లో మొదటిస్థానంలో ఉంటుందన్నారు. పామాయిల్ తోటలు జిల్లాలో విస్తృతంగా సాగు చేయడం జరుగుతుందన్నారు. పంట దిగుబడి వచ్చేలోపు ఆయిల్ తీసే విధంగా నేడు ఆయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





అక్టోబర్1న పండుగ సాయన్న విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - మహమ్మదాబాద్/ గండీడ్



అక్టోబర్1న పండుగల సాయన్న విగ్రహ ప్రతిష్టాపన సభకు చలో పరిగిని విజయవంతం చేయాలని ఉమ్మడి గండీడ్ మాజీ ఎంపీపీ అలివేలు అనురాధ ముదిరాజ్ కోరారు. పరిగి పట్టణంలో పండుగల సాయన్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్ ముదిరాజుల అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. పండుగల సాయన్న బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిషలుగా శ్రమించిన పండుగ సాయన్న జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల జాతి ఐక్యత కృషిచేసిన అలాంటి మహనీయుని విగ్రహం పరిగి నియోజకవర్గంలో ప్రతిష్టాపన చేయటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్ ముదిరాజులు ప్రతి ఒక్కరూ యువకులు మేధావులు,ఉద్యోగులు, విద్యార్థులు రైతులు పాటల కచ్చితంగా పాల్గొనాలని కోరారు.

దాడి చేసి, కులం పేరుతో దూషించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని చౌదరపల్లిలో మాల నరేష్ పై దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు , పట్టణ అధ్యక్షులు సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రాత్రి వినాయక నిమజ్జనం సందర్భంగా ఇరువర్గాలు ఘర్షణ పడుతున్నప్పుడు మధ్యలో విడిపించడానికి వెళ్ళిన మాల నరేష్ పై కొందరు అగ్రవర్ణ యువకులు మాల నాకొడక మధ్యలో ఎందుకు వచ్చావు అని విపరీతంగా దాడి చేసి గాయపరిచారని తెలిపారు.నరేష్ పై దాడి చేసిన కమ్మరి నర్సింహులు, కమ్మరి రామకృష్ణ, కమ్మరి చెన్నకేశవులు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో కౌంటర్ ఫిర్యాదు చేసి కేసు నేరుగారిచే కుట్ర చేస్తున్నారని వారు అన్నారు. అధికార పార్టీ నాయకులుఇలాంటి అధికార దుర్యోగానికి పాల్పడదని వారు హితవు పలికారు.

వినాయకుని పూజలో ఎమ్మెల్యే..

నవతెలంగాణ -బాలానగర్



మండల కేంద్రంలో శివశక్తి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బుజ్జి వినాయకునికి శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు నిర్వహి ంచారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఉప్పలపల్లి గణేష్ గౌడ్ పూజా నిర్వహించారు .వెంట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు .మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి. రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికుమార్ .రాజాపూర్, జెడ్పిటిసి కాత్రావత్ మోహన్ నాయక్. పెద్ద ఈ పల్లి సర్పంచ్ శంకర్. బాలానగర్ మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్. కురువ శీను పాటు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని లడ్డు కార్యక్రమం వేలం పాట వేలంపాట జరిగింది

ఏసీ ఆటో ప్రారంభం



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల తిరుమల గిరి గ్రామానికి చెందిన సింగపోగు శివ ఎస్సి కార్పొరేషన్ నిధుల కింద మంజూరు అయిన 8, లక్షల విలువగల టాటా ఏసీ వాహనాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బాలానగర్ వైస్ ఎంపీపీ వెంకటా చారి,బాలానగర్ మండల ప్రెసిడెంట్ పుల్లమరాజు శ్రీనివాస రావు,బాలానగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మహబూబ్ జిల్లా గిరిజన నాయకులు జర్పుల లక్ష్మణ్ నాయక్,బాలానగర్ మండల నేనావత్ జగన్ నాయక్ బాలానగర్ మండల యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్,బాలానగర్ మండల కార్మిక విభాగ అధ్యక్షులు గుడిసెలా యాదయ్య,జీవ్లా రాములు బాలానగర్మండల యూత్ వింగ్ నాయకులు జగన్ మహేష్,సింగపోగూ నర్సింలు,సింగపోగు పోచయ్య,సింగపోగు శ్రీను,సింగపోగు శివప్రసాద్తదితరులు పాల్గొన్నారు .

అంగన్వాడి టీచర్లు భిక్షాటన

నవ తెలంగాణ- మిడ్జిల్

గత 15 రోజుల నుండి అంగన్వాడి టీచర్లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. అంగన్వాడి సమ్మెలో భాగంగా 19 రోజు మండల కేంద్రంలో భిక్షాటన చేశారు ఈ సందర్భంగా తెలుగు సత్తయ్య మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిబిటియు సీనియర్ జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,సాయిలు, అంగన్వాడి టీచర్లు మహమూద బేగం ,లీలావతి, శ్రీదేవి, రాణి, సరస్వతి, సారిక , విజయలక్ష్మి,మయూరి నరసమ్మ, సుక్కమ్మ, యాదమ్మ, మల్లమ్మ, సత్యమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని గత 15 రోజుల నుండి బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న టెంటు వద్దకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెళ్లితే ఆయనకు అంగన్వాడీ టీచర్లు వినతి పత్రాలను అందజేశారు.ఆయన స్పందించి మీ సమస్యలు పరిష్కరించడానికి సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని జడ్చర్ల లక్ష్మారెడ్డి హమీనిచ్చారు.



హన్వాడను అభివృద్ధి పరచడమే నా లక్ష్యం : మంత్రి



నవతెలంగాణ -హన్వాడ

హన్వాడ మండలాన్ని అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు యువజన పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఎల్లంబాయి తండా షేక్పల్లి కిష్టం పల్లి గుండాల ఎర్రగట్టు తండ మునిమోక్షం నాగమణి తండా మాదారం యారంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. తెలంగాణ రాకముందు గత పాలకులు నిర్లక్ష్యం చేశారని అన్నారు ఒక తాగునీరు బోరు వేస్తే పెద్ద శిలాఫలకం పెట్టుకునే దుస్థితి ఉందన్నారు. కృష్ణా నది నీరు తీసుకొచ్చి ఇంటింటికి నల్లాల ద్వారా తాగు నీరు అందిస్తున్నామన్నారు. మండలంలో 26 కోట్ల అభివృద్ధి పనులను నేడు ప్రారంభించడం సంతోషకరమన్నారు. 2014 ముందు పరిపాలించిన పార్టీలు తండాలను గ్రామ పంచాయతీలుగా చేయలేదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన ప్రజలను వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తండాలను పంచాయతీలుగా గుర్తించి సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు లేదా ఒకసారి ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల కోసం వచ్చి ప్రజలను రెచ్చగొడతారని మారి మాయలో పడొద్దన్నారు. అభివృద్ధి చేసిన వారికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు ఈసారి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఎండాకాలంలో అలుగులు పారే విధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ప్రతి చెరువును నింపుతామన్నారు. రైతులు సంతోషంగా ఉండటమే తమ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్, జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తాసిల్దార్ కిష్ట నాయక్ మూడో డైరెక్టర్ కొండ బాలయ్య రైతుబంధు సమితి డైరెక్టర్ లక్ష్మయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ జిల్లా పరిషత్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ అన్వర్ మండల కో ఆప్షన్ మెంబర్ మన్నాన్ మాజీ ఎంపీపీ ఓట్ల శేఖర్ మాజీ జెడ్పిటిసి నరేందర్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

'ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి '



మహబూబ్ నగర్ : ఆశా వర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని గత 5 రోజులుగా సమ్మె చేస్తున్న విషయంపై ప్రభుత్వం మొండి వైఖరి విడాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్, టౌన్ కార్యదర్శి కార్యదర్శి చంద్రకాంత్ కోరారు. శుక్రవారం ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె 5 రోజులో భాగంగ టౌన్ కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం నుంచి డిఈఓ ఆఫీస్ ,ఎర్ర సత్యం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నాలు నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని ఎమ్మార్వోకి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులా జి రాజ్ కుమార్ ,ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ, భాగ్య, పద్మ, ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మీ, భువనేశ్వరి, సౌజన్య, చంద్రలేఖ, నాగలక్ష్మి, మల్లేశ్వరి,మహాలక్ష్మి, పాల్గొన్నారు.

మిడ్జిల్ : ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐదో రోజు ధర్నా చేపట్టారు. అనంతరం పత్రాన్ని తహసీల్దార్ రాజు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డల మధు, నాయకులు రఘు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణ ఆశా వర్కర్లు, నర్మదా, విజయలక్ష్మి, చెన్నమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ ,యాదమ్మ ,రాజేశ్వరి, తిరుపతమ్మ ,నాగమణి ,లక్ష్మీ, రాధిక ,పుష్పా, సునీత ,వరలక్ష్మి, స్వర్ణలత, స్వప్న, కవిత ,సుజాత, శారద ,అంజమ్మ ,శోభ ,బాలమ్మని, శిరీష, తదితరులు పాల్గొన్నారు.





హన్వాడ : మండలంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజుకు చేరింది ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ విజయలక్ష్మి తిరుపతమ్మ ,అరుణ సుమతమ్మ పద్మావతి అంజలి పుష్ప సునీత వనజాక్షి తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ఉచిత విద్యుత్ 300 యూనిట్ల వరకు పెంచాలి : కేవీపీఎస్

మహబూబ్ నగర్ : ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఇచ్చే ఉచిత విద్యుత్తు ను 101 యూనిట్ల నుండి 300 యూనిట్ల వరకు పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యుత్ కార్యాలయం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటా డారు.దళితులకు , గిరిజనులకు101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం 2018లో 342 జీవోను జారీ చేసిందని తెలిపారు. ఆ జీవో ప్రకారం 101 యూనిట్లు విద్యుత్ వాడిన దళిత , గిరిజనుల దగ్గర బిల్లులు వసూలు చేయరాదు, కానీ కిందిస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది బిల్లులు వసూలు చేస్తూ ఆయా వర్గాల వారిని ఇబ్బందికి గురి చేస్తున్నారని విమర్శించారు. బిల్లు చెల్లించని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు, విద్యుత్తు లైను తొలగిస్తున్నారని తెలిపారు. 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు కోసం విద్యుత్ శాఖ సిబ్బంది కేవీపీఎస్ నాయకత్వంతో కలిసి సంయుక్త మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను తీసుకొని మళ్లీ దళితుల నుండి కూడా బిల్లులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జీవోను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది బిల్లుల కోసం వస్తే దళితులెవ్వరు బిల్లులు చెల్లించవద్దని సూచించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాణిక్యం రాజు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ అమలు చేయాలని అనేకసార్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ కి విన్నవించినప్పటికీ అమలు కావడం లేదని విమర్శించారు.కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యం,జిల్లా నాయకులు రాములు, బాలరాజు , వేణుగోపాల్, బుచ్చన్న , హనుమంతు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | సెప్టెంబర్ 30. 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాలభివృద్ధి

• సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు కురుమూర్తి

నవతెలంగాణ - మదనాపురం



దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కురుమూర్తి తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం విలేక రులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల అనంతరం మదనాపురం మండల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే ॰ ఆల... నాయకుల విన్నపం మేరకు నూతన గ్రామాలకు కృషి చేసి కేసీఆర్ చేపట్టిన ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందిస్తూ గ్రామాల అభివృద్ధికి సాధికారతను చేసీ ప్రజల అభిమాన నాయకుడిగా నిలుస్తున్నారని కొనియాడారు.గత ప్రభుత్వాల్లో ఏ పాలకుడు జనం మధ్యలో తిరిగిన దాఖలాలు లేవని, నిత్యం నియోజవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అందరికి దగ్గరగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఉంటూ అండగా నిలుస్తున్నారన్నారు.అన్ని గ్రామాల ప్రజలు అలాంటి అభివృద్ధి సాధకుడు కావాలని ఆశపడుతున్నట్లు వెల్లడించారు.


కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయం కోసం వేచి చూస్తా..



నవతెలంగాణ- వెల్దండ

వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తానని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి కార్యకర్తల అభిప్రాయాలను ఒక్కొక్కరిగా సమావేశంలో మాట్లాడి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఇప్పటికీ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో విషయంలో తమకే టికెట్ వస్తుందని కార్యకర్తలు అధైర్య పడోద్దని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. లేనిపక్షంలో కార్యకర్తల అదృష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

సెంట్రల్ లైటింగ్ డివైడర్ జంక్షన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - తిమ్మాజిపెట

మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ జంక్షన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి 5 కోట్ల రూపాయలు మంజూరు చేయించి నిర్మాణ పనులకు శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణం పనులను తొందరగా ప్రారంభించలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. త్వరలో సుందరీకరణ కోసం మరో 5 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి బైకనీ శ్రీనివాస్ యాదవ్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి , జెడ్పిటిసి దయాకర్ రెడ్డి , పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాస యాదవ్ ,సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, ఎంపిటిసి లీలావతి మార్కెట్ డైరెక్టర్లు హుస్సేన్ కవిత వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కేశ మల్లయ్య గురువారం మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబాన్ని ప్రగాఢ సంతాపం తెలుపుతూ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా గ్రామ ఉపసర్పంచ్ బొల్లె జగన్ తెలపగా బొల్లె జగన్ , వార్డు సభ్యులు కొల్లే ఈశ్వర్ మృతుని ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పంపించిన రూ. 10,000 రూపాయలను మృతుడి భార్య కేశ మల్లమ్మ కు అందజేశారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మృతునిభార్య కేశ మల్లమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కోఆప్షన్ సభ్యుడు హబీబ్ , స్కూల్ చైర్మన్ కాకం చిన్నయ్య, అసన్ మియా, కాకం శ్రీరాములు, సేవకుల రాములు, వడ్డే వెంకటస్వామి, అఉదీన్, నరేందర్ ఆచారి, తదితరులు ఉన్నారు.

రాగి పంట పరిశీలన

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండలంలోని కే శ్రీనివాస్ రెడ్డి అనే రైతుకు ఎన్ఎఫ్ఎస్ ఎం స్కీం లో భాగంగా రాగి నాలుగు కేజీల విత్తనాలను పంపిణీ చేశారు. పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ శు క్రవారం శ్రీనివాస్ రెడ్డి వేసిన పంటను వ్యవసాయ పొలంలోకి వెళ్లి పరిశీలించారు. వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ రైతుకు పంటకు వచ్చే వ్యాధుల గురించి మరియు ఎరువుల మోతాదు గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ ముజీబ్ మరియు రైతులు యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాముహిక వ్రతాలు

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని లక్నారం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో శుక్రవారం వైభవంగా సాముహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించినట్లు గ్రామస్తులు సర్వేశ్వరాచారి, దాసర్ల నిరంజన్ నూకం వెంకటేశ్వర్లు చీర్ల రాజులు ధాసర్ల సుదర్శన్ లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

పాఠకులకు చేరువగా గ్రంథాలయాలు

నవతెలంగాణ - మదనాపురం

పాఠకులకు చేరువగా ఉండేందుకు గ్రంథాలయాలు తోడ్పడతాయని మదనాపురం మండల లైబ్రేరియన్ లక్ష్మయ్య అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖమాత్యులు కేటిఆర్,వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ చేతుల మీదుగా చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి లక్ష్మయ్యతో పాటు మండలంలోని నాయకులు,విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. పత్రికలతో పాటు వివిధ రంగాల పుస్తకాలు గ్రంథాలయంలో పొందు పరచబడతాయని లక్ష్మయ్య సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్యసిబ్బంది శ్రీను,తేజ, తదితరులు పాల్గొన్నారు.

కర్వేనా వరకు సీసి రోడ్డు పూర్తి...

• హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ- మదనాపురం



మదనాపురం మండలంలోని కర్వేన గ్రామం నుండి స్టేజి వరకు సీసీ రోడ్ శు క్రవారం నాటికి పూర్తయినట్లు సర్పంచ్ అనితరాంచంద్రి నాయక్ తెలిపారు.కర్వేన గ్రామస్తులతో పాటు తాండా వాసులు గ్రామం మీదుగా స్టేజి వరకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని వెల్లడించారు.ఎంఎల్ఏలు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన కొద్ది సంవత్సరాలలోనే గ్రామంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చుకుంటున్నట్లు సూచించారు.అన్ని వీధులతో పాటుగా కిలోమీటర్ల మేర ఉన్న స్టేజి వరకు అరవైఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులను పూర్తి చేసినట్లు తెలిపారు.

రూ.669. 67 కోట్ల నిధులతో వనపర్తి అభివృద్ధి

• 65 ఏళ్లలో చేయని అభివృద్ధిని.. 9 ఏళ్లలోనే సాధించాం..
• వ్యవసాయం విద్యారంగం, రహదారుల ముందంజ
• రాష్ట్ర ఐటీ మున్సిపల్ పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు







నవతెలంగాణ వనపర్తి

గత ప్రభుత్వాలు 65 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేవలం 9 సంవత్సరాల్లో చేశామని రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి కే. తారక రామారావు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పర్యటనలో పాల్గొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి 669.67కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు చేశారు. అనంతరం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ముందే దసరా పండుగ వచ్చేసినట్లు పండగ వాతావరణం కనిపిస్తుందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధిలో వనపర్తి జిల్లాను సిరిసిల్ల సిద్దిపేట తో పోటీ పడతానని మంత్రి చెప్పారు ఈరోజు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వనపర్తి జిల్లాలో రూ. 22 కోట్ల నిధులు ఐటీ టవర్ నిర్మాణానికి మంజూరు చేస్తూ ఉత్తర్వు కాపీని నా చేతికి అందించడం జరిగింది అన్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రం వచ్చేదాకా వనపర్తి జిల్లాలో ఒక ఎకరాకు కృష్ణమ్మ సాగునీరు పారలేదని తెలంగాణ వచ్చాక తన కృషితో జిల్లాలో 70 వేల ఎకరాలకు నేడు సాగునీరు అందుతుందన్నారు. జిల్లాలో కేవలం కాసిం నగర్ కు మాత్రమే సాగునీరు అందడం లేదని రాబోయే రోజుల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి అయ్యాక వనపర్తి జిల్లాలోని కృష్ణమ్మ నీళ్లు అందని ఒక్క గ్రామము లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో వివిధ కళాశాలలో మెడికల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ నర్సింగ్ లాంటి కళాశాలలో జిల్లాలు నెలకొల్పడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో వనపర్తి కి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మరిన్ని తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వాగతోపన్యాసం ఇస్తూ వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ గ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు వనపర్తి జిల్లాలో 669.67కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన లు మంత్రుల చేతుల మీదుగా జరిగాయని తెలిపారు. జిల్లాకు ఐ.టి. హబ్ మంజూరు చసిన ందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి మరిత సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతకు ముందు ఉదయం నుండి రాష్ట్ర ఐటి, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి వనపర్తి జిల్లాలో రూ. 669.67 కోట్ల విలువ గల 24 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మొదటగా సంకిరెడ్డిపల్లి కొత్తకోట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. బుగ్గ పల్లి తండా పెద్దమందడి వద్ద 425.00 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ 75 యం.ఎల్.డి సామర్థ్యం కలిగిన డబ్ల్యూటీ మోటారు కు స్విచ్ వేసి ప్రారంభోత్సవం చేశారు. రాజపేట వద్ద 5.08 కోట్లతో 4 బ్లాకుల్లో నిర్మించిన 96 రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చి లబ్దిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ కాపీలు పంపిణీ చేశారు. అనంతరం 0.75 కోట్లతో నిర్మించిన టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పక్కన నాగవరం శివారులో ప్రొఫెసర్ జయశంకర్ రాక్ గార్డెన్, రూ. 2.80 కోట్లతో నిర్మించిన ఉర్దూ ఘర్, శాదిఖాన భవనం, 1.25 కోట్ల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ మరియు అనుబంధ భవనాని ప్రారంభోత్సవం చేశారు. 1.02 కోట్లతో నిర్మించిన భూసార పరీక్షల ప్రయోగా శాల, 2.75 కోట్లతో నిర్మించబడే బి ఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, ఐ.టి హబ్ కు శంకుస్థాపన చేశారు. 0.50 కోట్లతో నిర్మించిన జంతు సంరక్షణ యూనిట్ ను ప్రారంభించారు. రూ.22కోట్లతో వనపర్తి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కృష్ణ దేవరాయ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కోటి రూపాయలతో నిర్మింపబడిన సురవరం ప్రతాపరెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. 2.00 కోట్ల రూపాయలతో నిర్మింపబడే ప్రభుత్వ జూనియర్ కళాశాల కు శంఖుస్థాపన చేశారు. పీర్ల గుట్ట దగ్గర రూ.15.50 కోట్ల రూపాయలతో నిర్మించబడిన 294 రెండు పడక గదుల ఇండ్లను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. రు. 5.75 కోట్లతో నూతనంగా నిర్మించబడిన సురవరం సాహితీ కళాభవనం, రూ. 20 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలను ప్రారంభోత్సవం చేసారు. 48.50 కోట్లతో వనపర్తి నుండి పెబ్బేరు కు పోయే బీటీ రోడ్డు, 73 కోట్ల అంచనా వ్యయంతో బైపాస్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ. 15 కోట్ల అంచనా వ్యయం తో వనపర్తి మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కోటి రూపాయలతో నిర్మించిన సెగ్రికేషన్ షెడ్, రూ. 25.52 కోట్ల వ్యయంతో బాలుర, బాలికల కొరకై హాస్టల్ భవనము నకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు ఆలా వేంకటేశ్వర రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు అబ్రహం, జడ్పీ చైర్మన్ ఆర్. లోక్నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపి మంద జగన్నాథం, గద్వాల డి.సి.సి.బి డైరెక్టర్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ వాల్య నాయక్, ఎంపిపి లు, జడ్పీటీసీ అధికారులు, పాల్గొన్నారు.

















సిద్ధిపేట సిరిసిల్లతో అభివృద్ధిలో పోటీ పడతా : మంత్రి

నవతెలంగాణ -వనపర్తి



వనపర్తిని అభివృద్ధి చేయడంలో సిద్దిపేట సిరిసిల్లతో పోటీ పడతానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ఐటీ మున్సిపల్ పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావుకు హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధిల్లో కార్యక్రమాల శంకుస్థాపనలో ప్రారంభోత్సవం అనంతరం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శు క్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రానికి, నియోజకవర్గానికి కనీసం 75 వేల ఎకరాలకు సాగునీరు అందించకపోతే ఓట్లు అడగబోనని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. 75 వేల ఎకరాలకు నీళ్లిచ్చిన తర్వాతనే నామినేషన్ వేస్తానని మాటిచ్చి నిలబెట్టుకుని నామినేషన్ వేశానన్నారు. ఆ హామీని నిలబెట్టు కోవడంతో పాటు 1,25,000 ఎకరాలకు నేడు సాగునీరు అందించడం గర్వంగా ఉందన్నారు. ఇంకా ఒకటి రెండు గ్రామాలకు పూర్తిస్థాయిలో అందలేదని, ప్రతి గ్రామానికి, ప్రతి ఎకరాకు సాగునీళ్లు అందించే వరకు విశ్రమించనని నిరంజన్ రెడ్డి చెప్పారు. వనపర్తిని జిల్లా కేంద్రంగా మార్చుకొని విద్యా రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ అండదండలతో డిగ్రీ, మెడికల్, అగ్రికల్చర్ వంటి కళాశాలలు ఎన్నో సాధించామని తెలిపారు. అంతటితో ఆగకుండా ఈ జిల్లా యువకులు ఐటీ రంగంలో రాణించేందుకు రూ.22 కోట్లతో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్ల, సిద్దిపేటతో పోటీపడి వనపర్తిని అభివృద్ధి చేస్తానని మంత్రి కేటీఆర్ కు హామీని ఇచ్చారు. మీరిచ్చిన విజయానికి కృతజ్ఞతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వనపర్తిలో అనూహ్యమైన అభివృద్ధి చేపట్టినట్టు తెలిపారు. ఐటీ టవర్ నిర్మాణానికి జీఓ విడుదల చేసిన కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి బహిరంగ సభను విజయవంతం చేసిన అందరికీ మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికే పార్టీ మారాలని నిర్ణయిం..!

• ఫలించని మంత్రి కేటీఆర్ చర్చలు
• ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
• హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికే పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత వారం రోజులుగా ఎమ్మెల్సీ పార్టీ మారుతున్నారనే చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ఆయన స్వగృ హంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలు వూరు ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేకు మరోసారి అవకాశం ఇస్తే కల్వకుర్తి నియోజకవర్గం మరో ఐదేళ్ల అభివృద్ధిలో వెనుక బడుతుందన్నారు. నియోజవర్గానికి చెందిన 80శాతం మంది అభిప్రాయం మేరకు రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను రాజకీయాలలోకి వచ్చానని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. కొంతమంది నాయకులు అభివృద్ధి గురించి ఆలోచన చేయడం మానేశారని ఆయన మండిపడ్డారు. అధికార పార్టీలో నెలకొన్న వర్గ విభేదాల కారణంగా అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజవర్గంలో రాజకీ యాలలో నూతన వరవడికి శ్రీకారం చుట్టడానికి యువత, మేధావులు, విద్యావంతులు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు చింతల రమణారెడ్డి, మాడుగుల పాలకొండపల్లి ఆమనగల్లు కడ్తాల్ మండలాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

కేటీఆర్ సభకు తరలిన గులాబీ శ్రేణులు



నవ తెలంగాణ పెబ్బేరు

వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలకు వచ్చిన ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కే తారక రామారావు పర్యటనకు పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పర్యటనలో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ మైదానంలో జరిగిన బహిరంగ సభకు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, ఎంపీపీ ఆవుల శైలజా కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, వైస్ చైర్మన్ కర్ర స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతీ మహేందర్ గౌడ్, సుమతి ఎల్లయ్య తోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి వివిధ వార్డుల కౌన్సిలర్లు గ్రామాల్లోని సర్పంచుల ఆధ్వర్యంలో భారీగా గులాబీ శ్రేణులను బహిరంగ సభకు తరలించారు. తెలంగాణ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రానుందని కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్తున్నామని నాయకులు అన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

2014 19 ఎన్నికల హామీలు నెరవేర్చని మోడీ

.నవ తెలంగాణ మహబూబ్ నగర్

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ జిల్లాకు 2014 2019 ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 ఎన్నికలు 2019 ఎన్నికల అమిస్తాపూర్ వేదికపై ఎంతో పవిత్రమైన కృష్ణమ్మా నీళ్ల తాకితే పుణ్యస్థులవుతారని చెప్పిన మోడీ, సాగుకు త్రాగుకు ఉపయోగపడే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందుకు జాతీయ హెూదా ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. అదే వేదికపై స్వర్గస్తులైన సుష్మా స్వరాజ్ ప్రజల సాక్షిగా జాతీయ హెూదా ఇస్తామని చెప్పలేదా అని ఆయన అడిగారు. యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసిన వికారాబాద్.. కృష్ణ రైల్వే లైన్ ఇప్పటికి పది సంవత్సరాలు అయిన అతీగతీ లేదని వారు అన్నారు. తెలంగాణ విభజన చట్టంలో నిరుద్యోగాలకు ఉపాధి కల్పించే, పార్లమెంటులో చట్టం చేసిన ఐటిఐఆర్ ప్రాజెక్టును ఎందుకు రద్దు చేశారని ఆయన ప్రశ్నించారు. పాలమూరు జిల్లాకు ఇచ్చిన సైనిక స్కూల్ను రద్దుచేసి మీ సొంత గుజరాత్ రాష్ట్రానికి తీసుకు పోలేదా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ ప్రబోధాలు పలికే జేజమ్మ ఏపీ జితేందర్ రెడ్డి నడిగడ్డకు అన్యాయం జరుగుతున్న ఎందుకు అడ్డుకోలేదన్నారు. మీరు జాతీయ పార్టీలో ఉండి కర్ణాటక రాష్ట్రం అప్పర్ భద్రక్ ను అడ్డుకోలేదు పైగా జాతీయ హెూదా ఇచ్చిన మీరు మాత్రం పాలమూరు రంగారెడ్డి గురించి ఒక్క మాట మాట్లాడలేదన్నారు. ఇప్పటికే రెండుసార్లు జిల్లాకు వచ్చిన మోడీజీ మీరు చెప్పిన ఒక్క హామీ నెరవేర్చలేకపోయారని ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ బెనహర్, సాయిబాబా ,తదితరులు పాల్గొన్నారు.



వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ

నూతన అధ్యక్షులుగా కొరివి చంద్రశేఖర్





అచంపేట్ రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట శ్రీ చక్రసాహిత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొరివి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పాపిశెట్టి బాలరాజు, కోశాధికారిగా కాంశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కటకం భాష్కర్, ఆకుతోట లక్ష్మీ నారాయణలు ఎన్నికైనారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకొని బాధ్యతలు అప్పజెప్పడం చాలా సంతోషమని, ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కొరివి చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులైన భారతయ్య, కర్ణస్వామి, బంధం విశ్వేశ్వర్నాథ్, చంద్రకుమార్‌లతో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, ఆపోవా మహిళా సంఘంతో పాటు ఆర్యవైశ్య బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

కృష్ణయ్యకు ఎమ్మెల్యే పరామర్శ



కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని అంకిరావుపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య ప్రమాదవశాత్తూ గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసి శుక్రవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అంకిరావుపల్లి గ్రామంలోని కృష్ణయ్య ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



బిజినేపల్లి : మండల కేంద్రానికి చెందిన చిటమోని కోటయ్య(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికండి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ బాలస్వామి, జాఫర్, రిజ్వాన్, బత్తుల రాములు, కావాలి అంజి ఉన్నారు

అక్టోబర్ 3న ఉచిత కంటి చికిత్సశిబిరం

కందనూలు : జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అక్టోబర్ 3న మంగళవారం ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కు పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామన్నారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోనా పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకు పైపరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని, కంటి ఆపరేషన్‌కు అర్హులై ఉంటేనే పంపుతామన్నారు. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



కల్వకుర్తి : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన పలువు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

కందనూలు : కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధ్యక్షతన నేడు శనివారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన మధ్యాహ్నం 3గంట లకు సమావేశం నిర్వహిస్తున్నామని, జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్‌కు చిత్తరంజన్ దాస్ రాజీనామా..

నవ తెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మరోసారి పార్టీ టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ముఖ్య నాయకులు పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీలో కనీసం విలువ లేకుండా పోయిందని ఆయన మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయడం లేదన్నారు. రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో అధికార పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో బీజేపీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధిష్టానానికి పంపిస్తున్నట్లు వివరించారు.



కాంగ్రెస్ అధికారంలో వస్తే మళ్లీ కారు చీకట్లే : ఎమ్మెల్యే

- గ్రామాల్లో రెండే సమస్యలు అడుగుతున్నారు.. ఒకటి డబుల్ బెడ్ రూం, పింఛన్లు
- త్వరలో ఆ రెండు సమస్యలను తీరుస్తాం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కారు చిక్కట్లే కమ్ముకుంటాయని, ఇప్పుడిప్పుడే వెలుగులు వచ్చిన మన జీవితాల్లో మళ్లీ చీకట్లు వస్తాయని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని గుమ్మకొండ, అప్పాజిపల్లి, బావాజీపల్లి, కొడుపర్తి, రాంరెడ్డిపల్లి, వెంకయపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2012లో రాజకీయాలకు వచ్చి 2014-18లో ఎమ్మెల్యేగా గెలిచి నియోజికవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా చేయవలసిన పనులను తెలుసుకోవా లని 'పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న యాత్ర'తో నియోజికవర్గంలోని ప్రతి గ్రామంలో పాద యాత్ర చేపట్టినన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రజలకు వివరించారు. రైతులకు రైతు బంధు, రుణ మాఫీ, 24గంటల కరెంట్, రైతు భీమ, ఎరువులు, సాగునీళ్ళు అందజేస్తున్న సీఎం కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అందరూ అండగా వుండాలన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మళ్ళీ మనకు కష్టాలు వస్తాయన్నారు. మూడు గంటల కరెంట్ ఇస్తా అన్న కాంగ్రెస్‌కి ఓటు వేస్తారా. లేక 24గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కి ఓటు వేస్తారా అని అడిగారు. నాడు కాంగ్రెస్ అధికారంలో వుంటే రూ.200 పింఛన్ ఇచ్చే వాళ్ళు. రేపు రూ.4వేలు ఇస్తారట ముందు వారు ఇప్పుడు అధికా రంలో వున్న రాష్ట్రాల్లో రూ.4వే లు పింఛన్ అమలు చేసి తెలంగాణ ప్రజలకు చూపియాలని డిమాండ్ చేశారు. ఒక ఆడబిడ్డ పుడితే కేసీఆర్ కిట్టు అందజేసి 13వేలు, ఒక ఆడబిడ్డ పెళ్లి చేస్తే 1లక్ష రూపాయలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నా రు.



ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 15కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అన్ని మౌలిక సదుపాయాలతో కొత్త భవనాలు నిర్మించామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, మర్రన్న క్యాంటీన్ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అరుదైన రికార్డు సాధించిన నల్లమల గిరిజన విద్యార్థి దినేష్

- 10లక్షల మందిలో నల్లమల విద్యార్థికి దేశస్థాయిలో నెం.1
- విద్యార్థిని భినందించిన కలెక్టర్ ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-అచ్చంపేట

దేశవ్యాప్తంగా 10లక్షల మంది విద్యార్థులతో నిర్వహించిన టోటల్ హెల్త్ కార్యక్రమంలో అరుదైన ఘణత సాధించిన విద్యార్థిని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్



పి.ఉదయ్‌కుమార్ తన కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఆపోలో ఆస్పత్రి, డెటాల్ వారి సౌజన్యంతో టోటల్ హెల్త్ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రతపై దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 14న 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 10లక్షల మంది విద్యార్థులతో నిర్వహించిన పరీక్షలో నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, మన్ననూర్ గిరిజన బాలుర సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యు.దినేష్ అత్యుత్తమ ప్రతిభ కనపరచి దేశవ్యాప్తంగా ప్రథమ స్థానాన్ని దక్కించుకొని అరుదైన ఘణత సాధించాడు. రానున్న పోటీ పరీక్షల్లో మరింతగా అభివృద్ధి చెందాలని, విద్యార్థులను ప్రోత్సహిస్తే ఎలాంటి పరీక్షల్లోనైనా సత్తా చాటుతారని దినేష్ నిరూపించాడని కలెక్టర్ తెలిపారు. దినేష్‌ను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, ప్రిన్సిపల్‌ను కలెక్టర్ అభినందించారు. దినేష్ దేశవ్యాప్తంగా మొదటి స్థానం సాధించడంతో అక్టోబర్ 2న నిర్వాహకులు ముంబైలో నిర్వహించే కార్యక్రమంలో దినేష్‌కు రూ.లక్ష నగదు పురస్కారంతోపాటు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్‌సీఓ నాగార్జున తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల ఆర్‌సీఓ నాగార్జున, మననూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, చంద్రశేఖర్, గణేష్ విద్యార్థి తండ్రి కరంచంద్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కల్వకుర్తి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్ర వారం మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లులు ఏరియాస్‌తో సహా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 8 ప్రకారం బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓకు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అనురాధ, శాంతమ్మ, నిర్మల, సైదా బేగం, వెంకటమ్మ పాల్గొన్నారు.

జీవో 342 ప్రకారం ఉచిత విద్యుత్ అందించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-తాడూర్

జీవో నెంబర్ 342 ప్రకారం దళితులకు ఉచితంగా 101యూనిట్స్ విద్యుత్ సరఫరా చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తాడూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్స్ ఉచిత విద్యుత్తు సరఫరా చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అధికారులు ఆ జీవోను అమలు చేయడం లేదన్నారు. కల్వకుర్తి మండలంలో అనేక గ్రామాల్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామన్నారు.



ఇప్పటికైనా అధికారులు అర్హులైన దళితులందరికీ 101 యూనిట్లు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో దళితులకు ఉచితంగా 300యూనిట్ల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా 342 జీఓను సవరించి 300 యూనిట్స్ ఉచిత విద్యుత్తు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నకృష్ణ, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి : కరెంటు మీటర్లు లేని దళితులకు ఉచిత మీటర్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం జీవో 342 ప్రకారం ప్రస్తుతం ఉన్న 101 యూనిట్ల ఉచిత కరెంటును, 300 యూనిట్లకు పెంచి ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ శాంతన్ తేజకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలు నందిపేట, కార్వంగ కేవీపీఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామన్నారు. మండలంలోని అనేక గ్రామాల్లోని 101 యూనిట్ల ఉచిత కరెంటు కొన్ని దళిత కుటుంబాలకు వర్తించడం మరి కొన్ని కుటుంబాలకు వర్తించకపోవడం గుర్తించామన్నారు. కర్ణాటక, తమిళనాడు, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో కూడా 200 యూనిట్ల ఉచిత కరెంటు అమల్లో ఉందని తెలంగాణ రాష్ట్రంలో 101 యూనిట్లు ఉచిత కరెంట్ జీవో 342ను సవరించి 300 యూనిట్లకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



కేవీపీఎస్ మండల నాయకులు వెంకట్, వెంకటయ్య గ్రామ ప్రజలు చంద్రమ్మ, లక్ష్మమ్మ, కొండయ్య, లక్ష్మి, వంగూరు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : జీవో 342 ప్రకారం 101 యూనిట్ విద్యుత్తు వాడిన దళితులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా అందించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని విద్యుత్తు సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్ మాట్లాడుతూ దళితులు గృహ అవసరాలకు 101 యూనిట్ల విద్యుత్తు ఉపయోగిస్తే ఎలాంటి బిల్లు చెల్లించే అక్కరలేదని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించి ఇప్పటికీ జీవో అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. 342 జీవోపై విద్యుత్ అధికారులకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మద్దతు

- బిక్షాటన చేసిన నిరసన తెలిపిన అంగన్వాడీలు



నవతెలంగాణ -బిజినేపల్లి

మండల కేంద్రంలో ఎంపిడివో ముందు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటి చెల్లించాలని, పని భారం తగ్గించాలని, సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెకు పిలుపునిచ్చిన సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ తిరువతయ్య, సర్పంచ్ అమృత రెడ్డి, మాజీ ఎంపీపీ రాములు, మండల మైనార్టీ నాయకులు నజీర్, అంగన్వాడి మండల అధ్యక్షురాలు రిజీయ బేగం, కళావతి, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుంది. శుక్రవారం పట్టణంలో అంగన్వాడి ఉద్యోగులు భిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలువురు ప్రముఖులను కలిసి సమ్మె గురించి వారికి వివరిస్తూ భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు జానకమ్మ జయమ్మ, మహాలక్ష్మి, శోభ, అలివేలు, సుజాత పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడీల మీరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో దీక్షాటన చేసి రోడ్లు ఉడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభు త్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని బెదిరింపులకు సమ్మెను విరమించేది లేదన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల శుక్రవారం మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు బిక్షటన చేశారు. 19 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల బిక్షాటనతో తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు



అనసూయ కార్యదర్శి శిరీష ఉపాధ్యక్షురాలు సత్యమ్మ అలివేల ఉమారాణి లక్ష్మమ్మ మమత నిర్మల మంజుల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీ వర్కర్లు భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు



చెల్లించాలన్నారు. గత 20 రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా మిన్న కుండి పోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ కర్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలన్నారు.



కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ నుండి అంగన్వాడీల సమ్మె శుక్రవారంతో 20వ రోజుకు చేరుకుంది. అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు కే.నీరజ. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ షాపుల వెంట తిరుగుతూ బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, చెన్నమ్మ, హుస్సేనమ్మ శోభ, శ్యామల, నిర్మల, వసంత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా





నవ తెలంగాణ -కందనూలు

ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు శకుంతల, చంద్రకళ, సువర్ణ, నాగలక్ష్మి, వరలక్ష్మి, లక్ష్మి, శోభ, గౌరమ్మ, జయశ్రీ, వెంకటమ్మ అనురాధ, కృష్ణవేణి పాల్గొన్నారు



వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరవింపజేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యకళ, వసంత, మాధవి, తిరుపతమ్మ, వలియ, విద్యరని, రాములమ్మ, సువర్ణ, రాణి, సుజాత, సన పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వి.రాజేష్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు తహసిల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నామని, ఆశా కార్యకర్తలను గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్సడు వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఆశ వర్కర్లు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశార. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివ లీల, చెన్నమ్మ, గౌరమ్మ ఒకలా దేవి, గీత, దీప అరుణ, మహాలక్ష్మీ పాల్గొన్నారు



అందుబాటులో లేని 'పశు వైద్యాధికారి'

- లంపి స్కిన్ వ్యాధికి గురై లేగ దూడ మృతువాత
- అధికారుల నిర్లక్ష్యం : రాయిచేడు గ్రామస్తులు
- పట్టించుకోని పాలకులు



ఉప్పునుంతల : మండలంలోని వెల్టూరు గ్రామంలో పశు వైద్య శాల వివిధ గ్రామాలకు వైద్యాధికారి సిబ్బంది పశువుల రోగాలను అరికట్టడానికి అందుబాటులో ఉండి బాధ్యతాగా విధులు నిర్వహిం చవలసిన పశు వైద్యాధికారి ఏమాత్రం విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిధ గ్రామాల రైతులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని ఉప్పునుంతల మండలం, రాయి చెడు గ్రామానికి చెందిన రైతు ఇంజమూరి అంజనేయులు లేగదూడ ఈనెల 18న లంపి స్కిన్ వ్యాధికి గురైంది. వెంట నే వెల్టూర్ పశువైద్య సిబ్బందిని సంప్రదించాడు. వైద్య సిబ్బంది రాయిచెడు గ్రామానికి చేరుకొని లేగదూడకు మూడు రోజులుగా చికిత్స అందించారు. దీంతో దూడ పూర్తిగా కోలుకోకపోవడంతో ఆరోగ్యం పూర్తిగా విషమించింది. మళ్లీ యధావిధిగా డాక్టర్లను బాధితుడు సంప్రదించాడు. ఆ సమయంలో డాక్టర్ అందుబాటులో లేనని, మరుసటిరోజు వస్తానని డాక్టర్ రైతుకు చెప్పారు. ఈ స్థితిలో రైతుకు తోచక ప్రైవేటు మెడికల్‌లో మందులు తన సొంత డబ్బులతో తెచ్చుకున్నానని మండల పశువైద్యాధికారికి విన్నవించుకున్నాడు. వైద్యాధికారి ఏమాత్రం పట్టించుకోకుండా మూగజీవుల పట్ల దయ చూపకుండా పశువుని హాస్పిటల్ దగ్గరికి తీసుకొస్తేనే వైద్యం చేస్తామన్నారు. ఇప్పుడు సిబ్బంది ఎవరూ లేరు వస్తే తీసుకెళ్లండి అని సమాధానం ఇచ్చారు. రైతు ప్రతి ఒక్కరికి విన్నవించుకున్న ఎవ్వరు లేకపోయేసరికి ఆశలు వదులుకున్న రైతు బాధపడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పరిస్థితి విషమించి రాత్రి 11గంటలకు లేగదూడ మృతి వాత



పడింది. ఈ విషయంపై ఉప్పునుంతల మండల పశు వైద్యాధికారి కే.నరేందర్‌ను వివరణ కోరిన విలేకరి పైన అసత్య ఆరోపణలు సృష్టించి బాధ్యత మరిచి పొంతనలేని సమాధానం ఇచ్చారు.

దూడను బతికించలేకపోయాను..



డాక్టర్లు అందుబాటులో లేక నా దూడ చనిపోయింది. అప్పుచేసి ప్రైవేట్ల మందులకు 4వేలు పెట్టి తెచ్చుకున్నా దూడ బతికించుకోలేకపోయాను.

- రైతు ఇంజమూరి అంజనేయులు, రాయిచెడు గ్రామస్తుడు

ఆపదలో అండగా..

- వైద్య ఖర్చులకు రూ.40వేల సహాయం



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని కుమ్మరివాడకు చెందిన బైక్ మెకానిక్ తిరుపతయ్యకు వైద్య ఖర్చులకు రూ.40వేలు ఆర్థిక సాయం చేసినట్టు బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తోటి బైక్ మెకానిక్ తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసిన వెంటనే స్పందించి వైద్య ఖర్చులకు గాను రూ.40వేలు సమిష్టిగా జమ చేసి బైక్ మెకానిక్ తిరుపతికి అందజేశామన్నారు. కాకా తను పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని భరోసాన్ని ఇచారు. కార్యక్రమంలో కోశాధికారి హుస్సేన్, సభ్యులు పులిజాల శ్రీశైలం, అంజన్న, ఎండి కాసిం పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు పోరాటం

- అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ



జోగులాంబ గద్వాల : తమకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్ లు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె ను కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌మర్గ్ లో జరుగుతున్న సమ్మె శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం తమ డిమాండ్‌లను పరిష్కరించకుండా తమను చర్చలకు ఆహ్వానించకుండా ప్రభుత్వ నికి అనుకూలంగా ఉండే సంఘాల తో చర్చించి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యతను దెబ్బతీసే విదంగా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యలు పరిష్కరమయ్యే దాకా పోరాడ తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సలోమీ, ఫరీదా , సుజాత , లక్ష్మీ , రాదా తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో గ్రంథాలయం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాఠకులకు అందుబాటులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ జోగులాంబ గద్వాల్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ అధ్యక్షతన పాలక మండలి సభ్యులు జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాఖా గ్రంథాలయంలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి భవనానికి మరమ్మతులు చేపట్టేందుకు, అభివృద్ధికి జిల్లా నిధుల నుంచి వాడుకొని ఆయా పనులను పూర్తి చేయుటకు నిర్ణయించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ గ్రామపంచాయతీల నుంచి రావాల్సిన గ్రంథాలయ పన్ను సక్రమంగా వసూలు కావడంలేదని, దీంతో గ్రంథాలయ అభివృద్ధి కుంటుపడుతుందని ,అన్ని విధాలుగా లైబ్రరీలను పాఠకులకు అందు బాటులో ఉండే విధంగా పుస్తకాలను, ఫర్నీచర్ ను కొను గోలు చేసి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యులు లోకేశ్వర్ రెడ్డి , జీ. కృష్ణయ్య, గుమ్మ గోవర్ధన్, జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ న్యుమాన్, జిల్లా డీఎల్పీఓ ,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్యాంసుందర్ ,లైబ్రేరియన్ రామాంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీ బయల్దేరిన గట్టు ఎంపీపీ బృందం



గట్టు : ఢిల్లీలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసంకల్ప శపత్ "సబ్ కి ఆకాంక్షియన్ సబ్ కా వికాస్" అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ సభకు గట్టు ఎంపీపీ బృందం శుక్రవారం ఢిల్లీ బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అస్పిరేషనల్ బ్లాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా దేశవ్యాప్తంగా 500 మండలాలను ఎంపిక చేశారు. ఈ పథకంలో గట్టు మండలం కూడా ఎంపికైందని, అందులో భాగంగా శనివారం జరిగే కార్యక్రమానికి గట్టు నుంచి ఎంపీపీ విజయ్ కుమార్ , ఎంపీడీవో చెన్నయ్య , అంతం పల్లి సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మిట్టదొడ్డి సర్పంచ్ సెడ్రిక్, తుమ్మలపల్లి సర్పంచ్ చెన్నారాయుడు, మాచర్ల సర్పంచ్ సిద్ధి రామప్ప, రాయపురం సర్పంచ్ ప్రవీణ్ అరిగిద్ద మధు బయలుదేరారు.

మా ప్లాట్లు మాకు ఇప్పించాలి..

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా
- మీ ప్లాట్లు మీకు ఇప్పిస్తానన్న తహసీల్దార్



ఊరుకొండ : మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాల 21మంది మా ప్లాట్లు మాకు ఇప్పించండి అంటూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. శుక్రవారం ఊరుకొండ మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన ఇరవై ఒక్క మంది బడుగు బలహీన వర్గాల దళిత ప్రజలకు 1984లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కొంతమంది తమ స్వప్రయోజనాల కోసం మళ్లీ భూములు కావాలంటూ రాతి కడీలు పాతడంతో తీవ్ర ఆవేదనకు గురైన బాధితులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ చెన్న కిష్టప్ప అప్పట్లో భూములు విక్రయించిన వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి రాతి కడీలు తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అగ్రవర్ణాల రైతులు తాము పాతిన కడీలు తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చెన్న కిష్టప్ప మాట్లాడుతూ... సంబంధిత జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపిస్తామని.. ప్లాట్లు వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్, ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, పరశురాములు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు గడ్డం మహేందర్, గోపికృష్ణ, నర్సంపల్లి గ్రామ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మాదాసి, మాధారి కురుమలకు ఎస్సీ సర్టిఫికేట్లను రద్దుచేయాలి

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉద్యక్షుడు జయశంకర్

కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో లేని మాధరి, మాధసి కురుమల పేరుతో తీసుకున్న నకిలీ ఎస్సీ సర్తిపెక్ట్సను తక్షణమే రద్దు చేయాలని టీ ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర ఉద్యక్షుడు వంగూరి జయశంకర్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ ఎస్సీ సర్టిఫికేట్స్ తీసుకున్న కురుమలపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేసి కురుమలకు మదసి, మధారి పేరుతో ఎస్సీ సర్టిఫికెట్స్ ఇస్తున్న అధికారులపై చటపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వారిని వీధుల నుంచి తొలగించాలని తెలంగాణ మీసేవ పోర్టల్ నుంచి మాధాసి, మధరి కురువ కాలం తొలగించాలని, తెలంగాణ రాష్ట్రంలో జనాభా అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్స్ 15 శతం నుంచి 20 శాతానికి పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, నాగర్ కర్నూల్ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకోవడానికి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్వర్యంలో కమిటీ వేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ లు అందరు సింగిల్ విండో కార్యాలయానికి రావాలని కోరారు.

మంత్రి కేటీఆర్‌కు వినతి





వనపర్తి : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, ఆశా వర్కర్స్, మున్సిపాలిటీ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ లు మంత్రి కేటీఆర్ కు సమస్యలపై వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 19 రోజులుగా అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ సమ్మెబాట పట్టారని అంగ న్వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ గత ఐదు రోజుల నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు సమ్మెబాట పట్టారని ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పారితోశకం కాకుండా కనీస వేతనాలు అమలు చేయాలని, 32 రకాల రిజిస్టర్ లను ప్రభుత్వమే సరఫరా చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రమాద బీమా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె చేసిన సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. మున్సిపాలిటీ కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అందర్నీ పర్మినెంట్ చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని అక్రమ తొలగింపులను అరికట్టాలని మంత్రికి వివరించారు. అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, నారాయణమ్మ, జిల్లా కోశాధికారి రాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా నాయకులు భాగ్య, సుమతి, అరుణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత, భాగ్య, గిరిజ, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, టౌన్ అధ్యక్షులు గడ్డం కురుమయ్య, పద్మమ్మ, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హనుమంతు నాయక్, నాయకులు లక్ష్మీనారాయణ, సంఘాల వారిగా వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు కేటీఆర్ పర్యటన సందర్భంగా పాల కేంద్రం దగ్గర మంత్రి కేటీఆర్ వచ్చినప్పుడు కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ రమేష్, సూర్యవంశం రాము, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు మద్దిలేటి, అంగన్వాడీలు ఆశా వర్కర్లు, అనసూయ, సత్యమ్మ, రాణి, సంతోష, వెంకటేశ్వరమ్మ, వనజ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ



అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం అలంపూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ గత 5 రోజులుగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించకోక పోవడం దారుణమని, వారి చేత వెట్టి చాకిరీ చేయించడం సరైంది కాదని, వారికి కనీస వేతనం అమలు చేయలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, క్వాలిటీతో కూడిన 5 సంవత్సరాల యూనిఫామ్ ఇవ్వాలని, కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.32 రకాల రిజిస్టర్స్ ప్రింట్ చేసి ఇవ్వాలని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని, టీబీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ మంజుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగేశ్వరమ్మ, శివలింగమ్మ, కృష్ణవేణి, శ్రీదేవి, విజయలక్ష్మి, నాగలచమ్మ, అంజనమ్మ, పద్మ, అబేదబేగం, భారతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మె..

ఉండవల్లి : నిరవధిక సమ్మెలో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్న చాలీచాలని జీతాలతో కుటుంబం గడపడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, నెలకు రూ.18000వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, బీమా, పీఎఫ్ తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమం తో పాటు ధర్నాలు రాస్తారోకోలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ,మండల అధ్యక్షురాలు , సీతమ్మ, జ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాజేష్ రెడ్డి
- అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతు



తెలకపల్లి : అంగన్వాడీ , ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షల వద్దకు చేరుకుని వారికి కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చిరు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని , వారితో శ్రమ దోపిడీ చేయించుకుంటూ చాలీచాలని వేతనాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, గట్టు నెల్లికూదురు ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏం బాలగౌడ్, మాజీ సర్పంచులు బాలగౌడ్, సీపీఐ(ఎం) నాయకులు గోపాసు లక్ష్మణ్, విజయ్ గౌడ్, ప్రాజెక్టు కార్యదర్శి డీ. చంద్రకళ అంగన్వాడీ ఉద్యోగులు , ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ముస్లింల భారీ ర్యాలీ
- భక్తి గీతాలాపనలతో సాగిన ర్యాలీ
- ప్రవక్త సూక్తులను పటిస్తూ ఉత్సాహంగా పాల్గొన్న యువకులు



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ముస్లింలు భక్తిశ్రద్ధల మధ్య శుక్రవారం ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని శోభయాత్ర నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జామియా మస్జీద్ నుంచి భారీ ర్యాలీగా పట్టణ పురవీధుల గుండా ప్రధాన రహదారి వెంబడి శోభయాత్రను భక్తి శ్రద్ధల మధ్య ఉత్సాహంగా నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నారులు, వివిధ ముస్లిం సంఘాల బాధ్యులు భారీగా ర్యాలీలో తరలివచ్చారు. జామియా మసీద్ వద్ద పట్టణ ముస్లిం స్వర్ణకారుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

గణనాథుని సన్నిధిలో అన్నదానం



వంగూరు : వంగూరు మండల కేంద్రంలో ముదిరాజ్ కాలనీలో ప్రతిష్టించిన గణనాథుని సన్నిధిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాల్ యాదవ్ గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మందికి అన్నదానం చేసినట్లు కమిటీని నిర్వాహకులు తెలిపారు .బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలు యాదవ్ , కో ఆప్షన్ మెంబర్ హమీద్, మాజీ అధ్యక్షులు గణేష్ రావు, కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ , సింగిల్ విండో డైరెక్టర్ రాజా రంగారావు , వంగూరు సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లా గౌడ్ , బాలస్వామి గౌడ్, పిట్టల మల్లేష్ , గువ్వ శివ, శ్రీశైలం , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతా హీ సేవా..

ఉండవల్లి : 44వ జాతీయ రహదారి మీదుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాలుపంచుకున్నారు. శుక్రవారం జాతీయ రహదారి చుట్టూ పరిసర ప్రాంతాలు, రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పుల్లూరు టోల్ ప్లాజా వద్ద రోడ్లను శుభ్రం చేశారు. ఉండవల్లి మండల కేంద్రంలో క్రీడా మైదాన ఆవరణలో పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించారు. గ్రామాల్లోని గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి, పంచాయతీరాజ్ అధికారి పద్మాకర్మ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శంకర్ నాయక్ , టోల్ ప్లాజా మేనేజర్ బాల గణేష్ , ఉపాధి హామీ టీఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అమడదూరంలో పల్లెలు

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత



గట్టు : అభివృద్ధికి అమడదూరంలో పల్లెలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెసు హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛను, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు అందించేందుకు కృషి చేస్తుందని జెడ్పీ చైర్ పర్సన్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ,అమరావాయి కృష్టారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గట్టు గౌస్, మా భాషా, అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ నరిసింహులు, కర్రెప్ప, శాంతన్న, భాస్కర్, ఈరన్న, వెంకటన్న, ఆలూరు రవి, ఆంజనేయులు, మాచర్ల లక్ష్మణ్, వీరేష్ చారి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోవింద్, జనార్దన్, తిరుమలేష్, నరేష్ ,రజరతన్నం, ఎల్కూర్ తిమ్మప్ప, నరిసింహులు, శేఖరయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్‌లోనే .. వసతి గృహాలను కొనసాగించాలి

- తరలింపు జీఓను వెనక్కి తీసుకోవాలి
- తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బీసీ బాలుర, బాలికల వసతి గృహాలను అయిజ మండల కేంద్రానికి తరలించేందుకు తీసుకువచ్చిన జీఓను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ మంజులకు, మున్సిపల్ కమిషనర్ నిత్యానందుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వసతి గృహాలను అయిజ కు మార్చడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతారని, అలంపూర్ లోని వసతి గృహాలను అలంపూర్ లోనే కొనసాగించాలని కోరారు. జీఓను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుచ్చన్న, యూత్ కాంగ్రెస్ నాయకుడు నరసింహ, భాస్కర్, కృష్ణ, ఏలియా, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పథంలో కొల్లాపూర్

- ఎమ్మెల్యే బీరం వ్యక్తిగత కార్యదర్శి రాఘవేంద్ర

కొల్లాపూర్ : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో కొల్లాపూర్ నియోజకవర్గం. ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బీరం వ్యక్తిగత కార్యదర్శి రాఘవేంద్ర అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.44 కోట్ల 80 లక్షలను మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెంబర్ 438 జారీ. కొల్లాపూర్ పాలమూరు రంగారెడ్డి నార్లాపూర్ ఎత్తిపోతల పథకం మోటర్లు వెయిట్ రన్ ప్రారంభించేందుకు వచ్చిన సీఎం కేసీఆర్ బహిరంగసభలో సీఎం.కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 గ్రామ పంచాయతీలకు ఒక్క గ్రామ పంచాయతీకి రూ.15 లక్షల చొప్పున 1980 లక్షలు,కొల్లాపూర్ మున్సిపాలిటికి రూ.25 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధుల కింద మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కొల్లాపూర్ అభివృద్ధి ఎమ్మెల్యే బీరంతోనే సాధ్యమని తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఎన్నికల అధికారులు విధిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ శిక్షణపై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అర్హత అనర్హత, నామినేషన్ నుంచి వారికి గుర్తు కేటాయించే వరకు అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. డిస్ట్రిక్ట్ ఎలక్షన్ మేనేజ్ మెంట్, పోలింగ్ స్టేషన్స్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , ఎంసీఎంసీ స్వీప్, ఈవీఎం, వీవీప్యాట్, ఎలక్షన్ మెటీరియల్‌పై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్, ఎస్డి.సీ.రాజేందర్ గౌడ్, ఆర్డీఓ రామచందర్, సీపీఓ, డీపీఆర్ఓ రషీద్, డీఆర్డీఓ గోపాల్ నాయక్, వ్యసాయ అధికారి జాన్ సుధాకర్, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజునూర్ ఆంజనేయులు



మాగనూర్ : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజునూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాగనూర్ మండల కేంద్రంలోని మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో మధ్యాహ్న కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, కొత్త మెనూకు అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్‌కు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీ ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, ప్రమాద బీమా , పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రాగి జావా పోయాలని, దసరా నుంచి టిఫిన్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యాని వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ అదనపు బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదన్నారు.కొత్త మెనుకి అదనపు బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గౌరవ వేతనం పేరు మీద ఇచ్చే వెయ్యి రూపాయల జీతాన్ని కూడా సక్రమంగా ఇవ్వకుండా ఈ మొత్తం విద్యా సంవత్సరంలో ఒక్క రూపాయి చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 నెలలుగా అప్పులు చేసి పసిపిల్లలకు పౌష్టికాహారంతో పాటు కోడిగుడ్లను కూడా కిరాణం షాపుల్లో అరువుకు తెచ్చిన కార్మికుల బిల్లులు ఇవ్వలేదని వాపోయారు.పెండింగ్ బిల్లులు రాక కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోయినా ప్రభుత్వం కనికరించకుండా మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదని , వెంటనే సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ కార్మిక చట్టాలను , ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు 50 సంవత్సరాలు నిండిన వాళ్లకు ఐదు వేల పింఛన్, ప్రమాద మరణానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేసియా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ. ఆంజనేయులు, మురారి దొడ్డి బాబు, అనిల్, లక్ష్మీ దేవమ్మ, ప్రమీల, మైమూదా, సారా, ఉమాదేవి, శంకరమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, పార్వతి, లింగమ్మ రేఖ ,సాయమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె ..



నారాయణపేటటౌన్ : పెండింగ్ బిల్లులు ,పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మణెమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరానికి ఆమె హాజరై మధ్యాహ్న భోజన కార్మికులనుద్దేసించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. సమ్మె ప్రారంభమై శుక్రవారానికి రెండురోజులు గడుస్తోందన్నారు. సమస్యలు పరిష్కరమయ్యే వరకు పాఠశాలలో భోజనం బంద్ పెడ్తామన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు రాకపోవడం వల్ల అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫామ్స్ అందివ్వాలని, కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు రవికుమార్ ముదిరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణపేట పట్టణ,మండల యూనియన్ నాయకులు బాలమణి, వెంకటమ్మ,యాదమ్మ,విజయలక్ష్మి,భారతమ్మలతోపాటు50మంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..



వెల్దండ : ఆరోగ్యశాఖలో ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. 5వ రోజు దీక్షలలో భాగంగా ఆశా కార్యకర్తలు దీక్ష శిబిరం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసి ప్రభుత్వానికి తమ సమస్యలు నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న , యాదమ్మ , లక్ష్మమ్మ , కళమ్మ , చంద్రమ్మ , జమున తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

- వ్యక్తి అరెస్టు, వాహనం జప్తు • ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు



అచ్చంపేట రూరల్ : నిషేధిత నాటు సారా తయారీకి వినియోగించే 1200 కిలోల నల్ల బెల్లం, 100 కిలోల ఆలంను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని గూడ్స్ వాహనాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ క్రిష్ణ శుక్రవారం తెలిపారు. బల్మూర్ మండలం, నర్సాయపల్లి గ్రామ పరిధిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా నర్సాయపల్లి గ్రామస్తుడైన దేశ్య గూడ్స్ వాహనములో నిషేధిత నాటు సారా తయారీకి ఉపయోగించే 40 బ్యాగుల నల్లబెల్లం 1200 కిలోలు , 100 కిలోల ఆలంను తరలిస్తుండగా రైడ్ చేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. దేశ్యను అరెస్టు చేసి గూడ్స్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజు, సతీష్ కుమార్,సిబ్బంది బంటిలాల్, ఆంజనేయులు, ఆసిఫ్, జ్యోతి పాల్గొన్నారని తెలిపారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నారాయణపేటటౌన్ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామ రెడ్డి అన్నారు. అంగన్‌వాడీలో చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మెలో ఉన్నారని అన్నారు. తక్కువ వేతనంతో సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయా లని, రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయా లకు రూ.5 లక్షలు ఇవ్వాలని తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షు లు జీ.వెంకట్రామ రెడ్డి డిమాండ్ చేశారు. తంతంతంతంతంతంతంతప్రభుత్వం వెంటనే సమావేశమై సమస్యలను పరిష్కరి ంచాలని అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి అంగన్వాడీలను వెంటనే విధుల్లోకి పంపాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూనారాయణపేట జిల్లా వ్యాప్తంగా నారాయణ పేట, మద్దూరు, మక్తల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మెలో ఉన్నట్లు తెలిపారు.





అంగన్వాడీల భిక్షాటన..

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కరోనా సమయంలో అంగన్వాడీలు చేసిన సేవలు ప్రభుత్వం గుర్తుంచుకొని తమ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కుటుంబ సభ్యులు కూడా దగ్గర కు రాని సమయంలో అంగన్వాడీలము సేవలందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మద్దతు తెలిపారు. ప్రభుత్వము ఇకనైనా అంగన్వాడీ నాయకులతో చర్చించి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఆశావర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ. 18 వేలు చెల్లించాలి

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. నిరు పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆశా యూని యన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు సమ్మెలో కొనసాగుతున్నారని అన్నారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యేదాకా సమ్మె కొనసాగుతుందని అన్నారు. పారితోషికం పేరుతో ఆశా కార్యకర్తలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు . పెరుగుతున్న ధరలతో పారితోషికం సరిపోడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశావర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకార్యాలు కల్పించా



నారాయణపేటటౌన్‌లో..

నర్ నారాయణ మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రూ. 18వేల ఫిక్స్డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నాయకులు కాశప్ప మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలంటూ, రూ.18,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు 5వ రోజు సమ్మె కార్యక్రమంలో పాల్గొని నాయబ్ తహసీల్దార్‌కు పావని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అనురాధ, రమాదేవి, ఆశాబీ శశికళ, నిర్మల, వివిధ గ్రామాల ఆశావర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.



మరికల్‌లో..

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ మాత్రం ఎలాంటి సమస్యలు పరిష్కరించకపోగా సమస్యలపై దాటవేస ధోరణి అలంబిస్తుందని ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని శుక్రవారం తిమ్మాజిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో పని చేస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు బాలింతలకు నిత్యం సేవలందిస్తూ వారి సంక్షేమానికి పాటు పడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆశా వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ. అశోక్ , ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు రాధా , జ్యోతి , గౌసియా , ఫాతిమా, గంగ , లక్ష్మీ , అనిత తదితరులు పాల్గొన్నారు.

...లన్నారు. ప్రమాద బీమా రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసీల్దార్ నారాయణ కు అందజేశారు. అంతకుముందు మునిసిపల్ పార్క్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు ,విజయలక్ష్మి, నాగమణి, రాధిక, సావిత్రి,కల్పన, నర్సమ్మ తదితరులతో పాటు 60 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

తహసీల్దార్‌కు వినతి..

ఊట్కూర్ : ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీ... కార్యక్రమంలో మండలంలోని ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన సమ్మె..

మరికల్ : మండల కేంద్రంలో శుక్రవారం ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెలో సీఐటీయూ జిల్లా



తిమ్మాజిపేటలో..

నేడు పేటకు హోం మంత్రి రాక

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రానికి శనివారం రాష్ట్ర హోం శాఖా మంత్రి మహమ్మద్ అలీ వస్తున్నారని జిల్లా మైనారిటీ శాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఫౌండేషన్ స్టోన్ లేఇంగ్ ఆఫ్ అషర్ ఖాన, ఇనాగ్రేషన్ ఆఫ్ ఎకో పార్క్, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ స్వింగ్ మెషీన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

4న మక్తల్‌కు మంత్రి హరీష్‌రావు రాక



నారాయణపేటటౌన్ : అక్టోబర్ 4న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టీ.హరీష్‌రావు మక్తల్ పట్టణానికి వస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరః మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి గృహలక్ష్మి, దళిత బంధు, మైనారిటీ లబ్ధిదారులకు ప్రోసీడింగులు అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్కింగ్ శానిటేషన్ తదితర అన్నీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమా వేశంలో సంబంధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



ఊట్కూర్ : డాక్టర్ స్వామినాథ్ సిఫారసులు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు జీ. వెంకట్ రెడ్డి నాయకులు మల్లేష్ , సిద్ధూ అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వార్ శ్రామిక భవన్ లో హరిత విప్లవ కారుడు, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ అకాల మరణాన్ని స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ 98ఏళ్ల సుదీర్ఘ తన జీవిత పయనంలో దేశంలో ప్రసిద్ధి గాంచిన గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్త అన్నారు. ఎన్నో పరిశోధనలు వ్యవసాయంలో యంత్రాలతో హైబ్రీడ్ కొత్త గోధుమ, వరి వంగడాలను సృష్టించి దేశ ప్రజల ఆకలిని లేకుండా చేయగ లమని నిరూపించారన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు పరంపరగా కొనసాగుతున్న దశలో 2004లో పరిష్కార మార్గం అన్వేషణ పరిశోధనకై వ్యవసాయ కమిషన్ వేశారని అదే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్న ఎంఎస్పీ గ్యారెంటీ ఉండాలని ప్రభుత్వానికి నివేదిక అందించారని పేర్కొన్నారు. రైతు సంఘాలు, రైతాంగ సమస్యలు, గిట్టుబాటు ధరలు, భూ సమస్యలు, పేదరిక నిర్మూలన, రైతు ఉద్యమానికి ఆయన సూచనలు డిమాండ్‌గా మలిచారన్నారు. ఎమ్ ఎస్ పీ చట్టం గ్యారెంటీ చేయాలని, రైతు నష్టాలకు కారణాలను వ్యవసాయాన్ని రక్షించుకోవాలని ప్రభుత్వాలకు ఎన్నో సూచనలు అందించారన్నారు. ఆయన ఒక గొప్ప పరిశోధకుడు, గొప్ప మేధావి. రైతా ంగానికి దేశ ప్రజలకు ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు జీ. రవి, బాలకిషన్ గౌడ్ , పిరికి రాము, లొడ్డ తమ్మప్ప, డోలిమి అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

- బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్త పల్లి కుమార్



తిమ్మాజిపేట : అంగన్వాడీ వర్కర్ల కనీస వేతనాలు చెల్లించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్త పల్లి కుమార్ డిమాండ్ చేశారు. డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు.. తిమ్మాజిపేట మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చిన్న ఉద్యోగాల నెపంతో అంగన్వాడీ , ఆశా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఇంచార్జీ అంతటి నాగన్న మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్ల రాజు బహుజన కళా వేదిక అధ్యక్షుడు గుడిపల్లి శ్రీకాంత్ , రమేష్ , మహేష్ , కురుమయ్య , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల భిక్షాటన

వెల్దండ: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెల్దండ మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల దీక్షల్లో భాగంగా శుక్రవారం భిక్షాటన చేసి తమ నిరసనను తెలిపారు. భిక్షాటనలో భాగంగా కాంగ్రెస్ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు విరాళం అందజేశారు. అంతకుముందు దీక్ష శిబిరంలో మోకాళ్లపై నిల్చుని, చెవిలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి ..

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంగన్వాడీ , ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిరవధిక సమ్మె శిబిరాల నుంచి భారీ ర్యాలీగా నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎండీ యూసుఫ్ అలీ కి డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. దశరథం, జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ, పీహెచ్సీ మండల అధ్యక్షురాలు రాణి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సాయిలీల, ప్రధాన కార్యదర్శి నిర్మల, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.



